KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :81 | బుధవారం , 19 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## మహాకుంభ్ కాదు..

# మృత్యు కుంభ్

### : యోగి సర్కార్‌పై దీదీ ఫైర్





క్రాంతి న్యూస్ / ఉత్తరప్రదేశ్‌లోని యోగి సర్కార్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మతపరమైన కార్యక్రమం మహాకుంభమేళాకు సరైన ప్రణాళిక లేదని విమర్శించారు. ఇటీవలే అక్కడ జరిగిన తొక్కిసలాట ఘటననను ప్రస్తావిస్తూ.. మహాకుంభ్‌ను 'మృత్యు కుంభ్' గా అభివర్ణించారు.

కుంభమేళాకు వచ్చే వీఐపీలకు మాత్రం ప్రత్యేక హక్కులు కల్పిస్తున్నారని మండిపడ్డారు. పేదలను మాత్రం విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం 'దేశాన్ని విభజించేందుకు మతాన్ని అమ్ముతోంది' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంత సీరియస్ ఈవెంట్‌ను ఎందుకు ఓవర్ హైప్ చేశారంటూ..? యూపీ సర్కార్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు.

# రేవంత్ రెడ్డి నిజాయితీ గల్ల మోసగాడు..

## కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్,18ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్ ): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. ఆమన్‌గల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాతకు కులం, మతం ఉండదు. అన్ని వర్గాల్లో రైతులు ఉంటరు. 70 లక్షల మంది రైతులను కేసీఆర్ కడుపులో పెట్టుకుని చూసుకున్నడు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాట ఇవ్వకపోయినా.. 12 సీజన్లలో రూ. 73 వేల కోట్ల రైతుబంధు వేశాడు. రైతు చనిపోతే ఆ కుటుంబం ఆగం కావొద్దని చెప్పి.. తొలిసారి స్వతంత్ర భారతదేశ చరిత్రలో రూ. 5 లక్షల బీమా ప్రవేశపెట్టిన నాయకుడు కేసీఆర్. ఆడబిడ్డ లగ్గానికి లక్ష రూపాయాలు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద కానుకగా అందించారు. 200 ఉన్న పెన్షన్‌ను 2 వేలు చేసిండు. ఇవన్నీ చూసి జీర్ణించుకోలేక.. నంగనాచి, దొంగ, మోసపు మాటలు చెప్పి అధికారంలోకి రావాలని అరచేతిలో స్వర్గం చూపించి గెలిచారు అని కేటీఆర్ అన్నారు.

## చరిత్ర సృష్టించి 11 ఏండ్లు

### - హరీశ్‌రావు



## బీసీల జనాభా ఎందుకు తగ్గిందో రేవంత్ చెప్పాలి

### - ఈటల రాజేందర్



## చీఫ్ ఎన్నికల కమీషనర్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ లేఖ



కొత్త చీఫ్ ఎన్నికల కమీషనర్‌గా జ్ఞానేశ్వర్ కుమార్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ  తప్పుపట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్ర సర్కారు తుంగలో తొక్కినట్లు ఆరోపించారు. సీఈసీ ఎంపిక ప్రక్రియలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఉండాలని, కానీ చీఫ్ జస్టిస్ లేకుండానే హడావుడిగా సీఈసీ పేరును ప్రకటించినట్లు రాహుల్ విమర్శించారు.

## ఐదు నెలల్లో బీజేపీదే అధికారం

### - కేంద్ర మంత్రి బండి



హైదరాబాద్,18ఫిబ్రవరి ( క్రాంతి న్యూస్ ) కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో మరో 5 నెలలు మాత్రమే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆ తర్వాత బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. మంగళవారం మంచిర్యాలలో బీజేపీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విజిలెన్స్ విచారణ ముగిసినా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.

## హైడ్రా చర్యలు చట్టవ్యతిరేకం

### - హైకోర్టు



ప్రభుత్వ భూమి, చెరువుల రక్షణ పేరిట హైడ్రా చేపట్టిన కూల్చివేతలు చట్టవ్యతిరేకంగా, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే కూల్చివేతలు చేపట్టడాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఒక్కరోజే నోటీసు ఇవ్వడం, విచారణ చేపట్టడం, అదీ రెండో శనివారం కావడం, ఆ తర్వాత ఆదివారం కూల్చివేతలు చేపట్టడం హైడ్రాకు పరిపాటిగా మారిందని ఆక్షేపించింది. గతంలో ఇదే హైకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన తీర్పునకు ఈ వైఖరి విరుద్ధమని పేర్కొన్నది.

# నేరాల విధానం మారుతోంది..

### డీప్‌ఫేక్‌తో చాలా ప్రమాదమన్న సీఎం రేవంత్



నేరాల విధానం చాలా వేగంగా మారుతుందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఒకప్పుడు దేశంలో హత్యలు,దోపిడీలు తీవ్ర నేరాలుగా పరిగణించేవారని చెప్పారు. ఇప్పుడు అత్యంత నేరం సైబర్ క్రైమ్ అని అన్నారు. పోలీస్ అధికారులు నిరంతర కృషితో తెలంగాణలో సైబర్ నేరాలు కట్టడి చేస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్‌ను నియంత్రించడంలో దేశంలో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. ఈ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేరం జరిగిన తర్వాత నిందితులను పట్టుకోవడం కన్నా, నేరం జరగకుండా నిరోధించేలా అడుగులు వేయాలన్నారు.

## రేవంత్ పేరు మర్చిపోయిన తెలంగాణ మంత్రి..


### "ముఖ్యమంత్రి కేటీఆర్ గారు" అంటూ...



పుష్ప సినిమా విడుదలైనప్పుడు.. ఆ సినిమా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును హీరో అల్లు అర్జున్ మర్చిపోయారు. ఆ తర్వాత ఏం జరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా అల్లు అర్జున్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది.. ఇక ఆ మధ్య సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు మర్చిపోయి.. కిరణ్ కుమార్ రెడ్డి పేరును సంబోధించారు. ఆ తర్వాత సారి చెప్పారు. ఇప్పుడు ఈ జాబితాలో తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేరిపోయారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అన్యపదేశంగా ముఖ్యమంత్రి కేటీఆర్ గారు అని వ్యాఖ్యానించారు. తర్వాత వెంటనే నాలుక కరుచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అని పేర్కొన్నారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో గులాబీ శ్రేణులు విపరీతంగా ట్రోల్ చేస్తున్నాయి. " ముఖ్యమంత్రికి సొంత పార్టీ నాయకులే గౌరవం ఇవ్వడం లేదు. ఇలాంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కి కలగడం దారుణం. మొన్న అల్లు అర్జున్ పేరు మర్చిపోతే జైలుకు పంపించారు. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేరు సంబోధిస్తే మందలించారు. ఇప్పుడు జూపల్లి కృష్ణారావు కేటీఆర్ ను ముఖ్యమంత్రి అని పేర్కొన్నారు. ఇప్పుడు జూపల్లి కృష్ణారావును కూడా కేబినెట్ నుంచి బయటికి పంపిస్తారా" అంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు.

## నేటిమాట

"ఒక వేళ ఎవరైనా మిమ్మల్ని మోసం చేస్తే, అది వారి తప్పు, కానీ మళ్లీ మోసపోతే, అది మీ తప్పు"



-చాణక్యుడు

## తీన్మార్ మల్లన్నను సస్పెండ్

### చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బహిష్కరణ



కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను వెంటనే అరెస్టు చేసి, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీ భవన్ వద్ద రెడ్డి జాగృతి సంఘం నేతల నిరసన చేపట్టారు. మల్లన్నపై పీసీసీకి ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము కాంగ్రెస్‌ను బహిష్కరిస్తామని రెడ్డి జాగృతి నేతలు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే తెలంగాణ కులగణనపై చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలంటూ పీసీసీ అధిష్టానం నోటీసులు జారీ చేసింది.

## తెలంగాణ హైకోర్టులో కేసు వాదిస్తుండగా న్యాయవాదికి గుండెపోటు

## జూపల్లి నోట సీఎం కేటీఆర్...

### పాపం రేవంత్



మంత్రి జుపల్లి కృష్ణారావు చేసిన వ్యాఖలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్ వేశారు. ఓ మీడియా సమావేశంలో జూపల్లి మాట్లాడుతూ సీఎం కేటీఆర్ అని పొరపాటున వ్యాఖ్యానించారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ త్వరలోనే మంత్రి జూపల్లిని క్యాబినెట్ నుంచి తొలగిస్తారని సెటైరికల్ పోస్టు చేశారు. తనను ముఖ్యమంత్రి అనడంపై కేటీఆర్ స్పందిస్తూ.. నా మాటలు గుర్తు పెట్టుకోండి జూపల్లి గారూ.. మీరు చేసిన ఈ తప్పుకు త్వరలోనే మిమ్మల్ని మంత్రి పదవి నుంచి తొలగించడం ఖాయం అంటూ తన సోషల్ మీడియా ఖాతా అయిన ఎక్స్ వేదికగా సదరు వీడియోను షేర్ చేస్తూ పోస్ట్ పెట్టారు.

2లో

# రేవంత్ రెడ్డి నిజాయితీ గల్ల మోసగాడు..

## కేటీఆర్ సెటైర్లు

**మొదటి పేజీ తరువాయి**

రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు.. ప్రజలు మోస పోవాలని కోరుకుంటారు.. మోసగాళ్లను నమ్ముతరు.. అందుకే మోసం చేస్తున్నానని అన్నడు. ఇక తెలుగు భాషలో ఇన్ని తిట్లు ఉంటాయను కోలేదు. కొందరు తిట్లను చూస్తే రోషం ఉన్నోడు అయితే పాడుబాడ్డ బావిలో దుంకి చనిపోతేడు. సిగ్గు లజ్జ లేని బతుకు కాబట్టి బతుకుతుండు రేవంత్ రెడ్డి. ఇన్ని తిట్లు తిన్న సీఎంను ఇప్పటి వరకు చూడలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

కులగణన పేరిట బీసీలను మోసం చేసిండు. 420 రోజుల్లో 430 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మన పిల్లలు విదేశాలకు పోయి ఉన్నత చదువులు చదువుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణలో 1022 గుకులాలు స్థాపించి, ఒక్కో విద్యార్థి మీద లక్షా 20 వేలు ఖర్చు పెట్టారు. గురుకుల విద్యార్థులంతా ఐఐటీ, నీట్, ఐఐఎంలో పాసై పెద్ద చదువులు చదివారు. ఈ సన్నాసికి గురుకులాలను నడపడానికి వస్తలేదు. గురుకులాల్లో 56 మంది పిల్లలు చనిపోయారు. దీన్ని బట్టి కాంగ్రెస్ పాలన ఎంత నికృష్టంగా ఉందో తెలుస్తుంది అని కేటీఆర్ మండిపడ్డారు.

## రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప.. స్టేట్ ఫికర్ లేదు

రేవంత్ రెడ్డికి స్వార్థం తప్ప ఇంకోటి తెలియదు.. రియల్ ఎస్టేట్ తప్ప.. స్టేట్ ఫికర్ లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

అన్నదాతలు, మహిళలు జాగ్రత్తగా, చైతన్యవంతంగా ఉండాలి. నాగర్‌కర్నూల్ జిల్లాలో రుణమాఫీ కాక చందు అనే రైతు బ్యాంక్ ముందు బైక్ కాలబెట్టి నిరసన చెప్పిండు. ఆదిలాబాద్‌లో జాదవ్ రావు అనే రైతు బ్యాంకులోనే ఎండ్రిన్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మేడ్చల్‌లో సురేంద్ రెడ్డి అనే రైతు వ్యవసాయ శాఖ కార్యాలయంలోనే సూసైడ్ చేసుకున్నాడు. చివరకు రియల్ ఎస్టేట్ ఏజెంట్ వేణోగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దరిద్రపు పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. దయచేసి మళ్లీ మోసపోవద్దు అని కేటీఆర్ సూచించారు.

మళ్లీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి.. ఎకరం, అర ఎకరానికి పైసలు వేస్తుండు. ఒక్క విషయం గుర్తు పెట్టుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బాకీ పడ్డది ఒక్కొక్క ఎకరానికి రూ. 17500. మళ్లా నమ్మి మోసపోతే.. మనల్ని ఎవరు కాపాడలేదు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్ల కోసం ఇంటికొచ్చే కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి అడగండి.. రైతు బంధు, తులం బంగారం, 2500 ఎక్కడా అని అడగాలి.. స్కూటీలు ఏమైనయ్ అని ప్రశ్నించాలి. స్కూటీలు లేవు కానీ లూటీ మాత్రం బాగా నడుస్తుంది. తుక్కుగూడ నుంచి ఇక్కడి దాకా.. రేవంత్ రెడ్డి ఆయన సోదరులు ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీ.. ఏఐ సిటీ అని డ్రామా చేస్తుండ్రు. వెల్దండ వద్ద రేవంత్ కుటుంబానికి 500 ఎకరాలు ఉండే. మళ్లా 1000 ఎకరాలు సంపాదించిండు. మళ్లీ కొత్త కథ పెట్టిండు.. అత్తగారి ఊరికి కొత్త రోడ్డు వేసుకుంటడ. 1200 ఎకరాల రేట్లు పెంచుకునేందుకు కథలు పడుతుండు రేవంత్ రెడ్డి.. ఆయనకు స్వార్థం, తప్ప ఇంకోటి తెలియదు. రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ ఫికర్ లేదు. ఇలాంటి రేవంత్ రెడ్డిని అసలు నమ్మకండి అని కేటీఆర్ సూచించారు.

బిల్లులు రాక సర్పంచ్‌లు ఆగం అవుతున్నారు. వారి గోస పుచ్చుకుంటున్నడు రేవంత్ రెడ్డి. సచివాలయం చుట్టూ తిప్పించుకునంటున్నడు. 600 కోట్ల ఇస్తే అయిపోతది. పాడి రైతులు ఇప్పటి వరకు పైసల్లేవు. మాటలు మాత్రం కోటలు దాటుతున్నయ్ అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# మహాకుంభ్ కాదు.. మృత్యు కుంభ్

## : యోగి సర్కార్‌పై దీదీ ఫైర్

**మొదటి పేజీ తరువాయి**

బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆ రాష్ట్ర అసెంబ్లీలో దీదీ మాట్లాడుతూ.. 'అది 'మృత్యు కుంభ్'. నేను మహాకుంభ్‌ను గౌరవిస్తాను. పవిత్ర గంగామాతనూ గౌరవిస్తా. కానీ అక్కడ సరైన ప్రణాళిక లేదు. ధనవంతులు, వీఐపీలకు ప్రత్యేక క్యాంపులు ఉన్నాయి. రూ.లక్షలు వెచ్చించి ప్రత్యేక టెంట్లు బుక్ చేసుకునే వ్యవస్థ ఉంది. కానీ పేదలకు మాత్రం ఎలాంటి ఏర్పాట్లూ లేవు. ఇలాంటి కార్యక్రమాల్లో (మేళా) తొక్కిసలాట ఘటనలు సాధారణమే. కానీ అలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా ఏర్పాట్లు చేయడం ముఖ్యం. ఇక్కడ మీరు ఎలాంటి ఏర్పాట్లు చేశారు..?' అంటూ యూపీ సర్కార్‌ను దీదీ ప్రశ్నించారు.

# చరిత్ర సృష్టించి 11 ఏండ్లు

## - హరీశ్‌రావు



స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఉద్యమించిన తెలంగాణలో సరిగ్గా 11 ఏండ్ల క్రితం నవ చరితకు పునాది పడింది. 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఫలించిన రోజది. దేశ చరిత్రలోనే మైలురాయిగా నిలిచిన ఆ సందర్భాన్ని గుర్తుచేస్తూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మంగళవారం ట్వీట్ చేశారు. 'చరిత్ర సృష్టించి 11 ఏండ్లు అయింది. కేసీఆర్ నేతృత్వంలోని ప్రజా ఉద్యమం ఫలితంగా 18-02-2014న లోక్‌సభలో తెలంగాణ బిల్లు పాస్ అయ్యింది' అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. నాడు బిల్లు పాసైన తర్వాత జరిగిన సంబురాల ఫొటోను ట్వీట్‌కు జత చేశారు హరీశ్‌రావు.

### తెలంగాణ హైకోర్టులో కేసు వాదిస్తుండగా

# న్యాయవాదికి గుండెపోటు



తెలంగాణ హైకోర్టులో విషాదం నెలకొంది. హైకోర్టులో కేసు వాదిస్తుండగా ఓ న్యాయవాది గుండెపోటుకు గురయ్యాడు. కోర్టు హాలులోనే న్యాయవాది కుప్పకూలిపోయాడు. దీంతో అప్రమత్తమైన జడ్జి, ఇతర న్యాయవాదులు.. బాధిత న్యాయవాదిని హుటాహుటిన చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే న్యాయవాది మృతి చెందినట్లు ఉస్మానియా వైద్యులు నిర్ధారించారు. గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన న్యాయవాదిని వేణుగోపాలరావుగా గుర్తించారు. సంతాపంగా 21వ కోర్టు హాలులో జడ్జి విచారణను నిలిపివేశారు. మిగిలిన కోర్టు హాళ్లలోనూ రెగ్యులర్ పిటిషన్లను వాయిదా వేశారు.మృతుడి నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి. న్యాయవాది వేణుగోపాలరావు మృతిపట్ల హైకోర్టు జడ్జిలు, న్యాయవాదులు, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# హైడ్రా చర్యలు చట్టవ్యతిరేకం

## - హైకోర్టు



**మొదటి పేజీ తరువాయి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు మండలం ముత్తంగిలోని తన స్థలానికి సంబంధించి సమర్పించిన వివరాలను పరిశీలించకుండానే అందులోని షెడ్డును కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ ఏ ప్రవీణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సోమవారం న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ విచారించారు. పార్కు స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని హైడ్రా నోటీసులు జారీ చేసిందని, దీనికి సమాధానంగా భూమార్పిడి ప్రొసీడింగ్స్, సేల్ డీడ్, పంచాయతీ అనుమతులు వంటి వి వరాలను హైడ్రాకు సమర్పించినట్టు పిటిషనరు తరఫు న్యాయవాది తెలిపారు. వివరాలను పరిశీలించకుండా, ఫిర్యాదు చేసిన వారితోపాటు పిటిషనర్‌ను పిలిచి విచారణ చేపట్టకుండా ఏకపక్షంగా షెడ్డును కూల్చివేశారని పేర్కొన్నారు.

### కోర్టు ఆదేశాలు ఎందుకు అమలు చేయడం లేదు?

నోటీసులు ఇచ్చిన తర్వాత, పత్రాలు సమర్పించడానికి హైడ్రా 24 గంటలు కూడా సమయం ఇవ్వడం లేదని విచారణ సందర్భంగా ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టింది. ముందురోజు నోటీసు ఇచ్చి, తర్వాత రోజుకే గడువు ఇచ్చి, ఆ వెంటనే కూల్చివేయడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని వ్యాఖ్యానించింది. హైడ్రా ప్రొసీడింగ్స్ ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొన్నది. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎలాగని, హైకోర్టు గతంలో ఇచ్చిన అదేశాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. ముత్తంగిలో షెడ్డు కూల్చివేతపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌ను ఆదేశిస్తూ.. కేసు విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది.

# నేరాల విధానం మారుతోంది..

## డీప్‌ఫేక్‌తో చాలా ప్రమాదమన్న సీఎం రేవంత్

**మొదటి పేజీ తరువాయి**



హైదరాబాద్ హెచ్ ఐ సి సి లో సైబర్ సెక్యూరిటీ కాన్ క్లేవ్- 2025 (షీల్డ్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, తెలంగాణను సైబర్ సేఫ్టీ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. దేశం మొత్తం ఒక తాటిపైకి వచ్చి సైబర్ క్రైమ్‌పై పోరాటం చేయాల్సి అవసరాన్ని నొక్కి వక్కానించారు.

డీప్ ఫేక్ న్యూస్‌తో ప్రమాదం పొంచి ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తప్పుడు వార్తల విషయంలో సోషల్ మీడియాను కంట్రోల్ చేయాలని, అలాంటి సమాచారం సమాజానికి శ్రేయస్కరం కాదన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు. అలాగే ఆర్థిక నేరాలను నిరోధించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుదామన్నారు.

సమాజంలో వస్తున్న మార్పులు, సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన చేశారు సీఎం. సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. సైబర్ క్రైం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో 14 రాష్ట్రాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సైబర్ నేరాల నిరోధానికి దేశం మొత్తం యూనిట్‌గా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులను అభినందించారు సీఎం రేవంత్‌రెడ్డి.

### బీసీల జనాభా ఎందుకు తగ్గిందో రేవంత్ చెప్పాలి

**- ఈటల రాజేందర్**



రాష్ట్రాల వారీగా కులగణనకు భాజపా అనుకూలమని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా ఎందుకు తగ్గిందో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. "కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు భారీగానే నిధులు ఇచ్చింది. రామగుండం ఎరువుల పరిశ్రమకు రూ.6,300 కోట్లు మంజూరు చేసింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తోంది. మేడిన్ ఇండియాకు ప్రాధాన్యం ఇస్తోంది. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రూ.వేలకోట్ల రుణాలు మంజూరు చేస్తోంది. బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయొచ్చు కదా?ప్రజలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమ పెట్టొచ్చు కదా?" అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ హయాంలో

## నేరాలు చేయాలంటే వెన్నులో వణుకు పుట్టేది

### -ఎమ్మెల్సీ కవిత



కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని కవిత మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. 14 నెలల్లో 30 సార్లు ఢిల్లీ వెళ్ళిన సీఎం రేవంత్ రెడ్డి అని కవిత పేర్కొన్నారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్క అంశంపై ముఖ్యమంత్రి ఆలోచన చేయకుండా పాలిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. చర్చలకు రావాలని ప్రభుత్వ పెద్దలకు సవాలు చేస్తున్నాను. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశాం. మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని కవిత గుర్తు చేశారు. మతకల్లోలం లేని ప్రాంతం లేదు రాష్ట్రంలో. కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నది. గందరగోళం.. కాకిలెక్కలతో రేవంత్ రెడ్డి కాలం వెల్లదీస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదు అని కవిత తెలిపారు.

# ఐదు నెలల్లో బీజేపీదే అధికారం

## - కేంద్ర మంత్రి బండి

**మొదటి పేజీ తరువాయి**

అలాగే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసు కేసులు ఎందుకు నీరుగారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానానికి బీఆర్ఎస్ పార్టీ ఏటీఎంలా మారిందన్నారు. న్యూఢిల్లీకి వెళ్లగానే.. కేసులన్నీ ఆగి పోతున్నాయని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. 317 జీవో రద్దు కోసం కొట్లాడింది బిజేపీ పార్టీనేనని ఆయన తెలిపారు.ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు.. కేవలం బీజేపీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప తాగి.. బండి సంజయ్ ఆఫీస్‌ను జేసిబితో కూల్చమని ఆదేశాలు జారీ చేశారని బండి సంజయ్ చెప్పారు. గ్రూప్ -1 పేపర్ లీకైందని తాను నిరసనలు చేస్తే, 10 వ తరగతి హిందీ పేపర్ లీకు చేశారంటూ కేసీఆర్ కేసులు పెట్టారని వివరించారు. ఇక ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు సైతం దొరక లేదని ఎద్దేవా చేశారు.నిరుద్యోగులకు, టీచర్‌లకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నేటికి నెరవేర్చ లేదన్నారు. కాంగ్రెస్‌కి ఎందుకు ఓటు వేయాలని.. ఆ పార్టీ నేతలను నిలదీయండంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇదిలా ఉంటే.. రంజాన్ భక్తులకు డ్యూటీ మినహాయింపును కేంద్ర మంత్రి బండి సంజయ్ తప్పు పట్టారు. మా అయ్యప్ప, హనుమాన్ భక్తులు చేసిన పాపమేంది? అంటూ రేవంత్ సర్కార్‌ను నిలదీశారు. రంజాన్ భక్తులకు మాత్రమే డ్యూటీ మినహాయింపు ఇస్తారా?.. అయ్యప్ప, భవానీ, మనుమాన్ భక్తులకు మినహాయింపు ఎందుకివ్వరంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు.

కాంగ్రెస్ నేతలారా... అసలు మీలో హిందువుల రక్తం ప్రవహిస్తుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ముస్లింలను బీసీ జాబితాలో చేరిస్తే స్పందించరా? అంటూ కాంగ్రెస్ పార్టీ కేడర్‌పై ఆయన నిప్పులు చెరిగారు. పోని ఇవన్నీ ప్రశ్నిస్తుంటే.. తమపై మతతత్వ ముద్ర వేస్తారా? అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

# జూపల్లి నోట సీఎం కేటీఆర్...

## పాపం రేవంత్

**మొదటి పేజీ తరువాయి**



అనుకోకుండా వచ్చిన ఆ మాటలపై కాంగ్రెస్ అధిష్టానం నిజంగానే సీరియస్ గా తీసుకుంటుందా.. లేక చూసి చూడనట్టు వదిలేస్తుందా అనేది చూడాలి మరి. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేస్తోంది అంటూ.. వాటికోసం నెలకు రూ.6500 కోట్లు ఈనాటి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనబోయి.. ముఖ్యమంత్రి కేటీఆర్ అని నోరు జారారు. ఆ తర్వాత దానిని సవరిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి అని పలికారు. కాగా జూపల్లి వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

### చీఫ్ ఎన్నికల కమీషనర్ నియామకాన్ని

# వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ లేఖ

**మొదటి పేజీ తరువాయి**

ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి ఈ ప్రక్రియలో అమర్యాదపూర్వకంగా వ్యవహరించినట్లు ఆరోపించారు. సీఈసీ నియమాక ప్రక్రియపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు.

నియామక ప్యానల్ నుంచి సీజేఐని తొలగించడం వల్ల కోట్లాది మంది ఓటర్ల ఆందోళనలను మరింత ఆందోళనకరంగా మార్చినట్లు రాహుల్ ఆరోపించారు. 1949లో ఎన్నికల సంఘం ఏర్పాటు విషయంలో చేసిన వార్నింగ్‌ను కేంద్ర ప్రభుత్వం పక్కనపెట్టిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను కాపాడడం ప్రతిపక్ష నేతగా తన బాధ్యత అని, ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుందని రాహుల్ పేర్కొన్నారు.

# సాగు, తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు



రాష్ట్రంలో రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు, తాగు నీరు, విద్యుత్తు అవసరాలు గణనీయంగా పెరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు, తాగు అవసరాలకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సోమవారం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని సీఎం సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులకు అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు.

### కలెక్టర్లకు మార్గనిర్దేశం

ప్రజలకు ఇబ్బంది లేకుండా సాగు, తాగునీరు అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం సూచించారు. నాగార్జునసాగర్, శ్రీరామసాగర్ ప్రాజెక్టుల కింద సాగయ్యే పంటలు, నీటి విడుదలపై ఆయా జిల్లాల కలెక్టర్లు.. నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో వెంటనే సమీక్షలు నిర్వహించాలని నిర్దేశించారు. ప్రాజెక్టుల నుంచి ఆయకట్టుకు సాగునీటి విడుదల తీరును కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని పేర్కొన్నారు. కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. వెంటనే టెలిమెట్రీల ఏర్పాటు..

శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల నుంచి కృష్ణా జలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఎక్కువ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు కృష్ణా పరీవాహకంలో టెలిమెట్రీ వ్యవస్థ ఏర్పాటే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. ఆ పరికరాల ఏర్పాటుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. టెలిమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే ఆ వ్యవస్థ అమలు కోసం కృష్ణా బోర్డుకు లేఖ రాయాలని సీఎం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నదీ జలాల్లో వాటాల పంపిణీ, వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జలసంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కన్నా ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏకపక్షంగా నీటి తరలింపుపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# వంద పడకల ఆసుపత్రి సౌకర్యం కల్పించాలి ..

## ■ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అవసరమైన వైద్య సిబ్బందిని, పరికరాలను ఏర్పాటు చేయాలి .

## ■ ఆసుపత్రి ఆవరణంలో వెయిటింగ్ హాల్ నిర్మించాలి.

## ■ బీఎస్పీ నాయకుల డిమాండ్...



క్రాంతి దినపత్రిక // నూగురు వెంకటాపురం ( ఫిబ్రవరి 18 ) : బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం అదనపు ఇంచార్జ్ తడికల శివకుమార్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం మంగళవారం వెంకటాపురం మండలంలో సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జి తడికల శివకుమార్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలోని సిహెచ్ సి సెంటర్ లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే వాటిని పరిష్కారం చేయాలని అన్నారు. ఆసుపత్రిలో పిల్లల డాక్టర్ లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ సెంటర్, గైనకాలజిస్ట్ డాక్టర్, అనస్థీషియా వైద్యులు లేరని తెలిపారు. వైద్యం సిబ్బంది కొరత కారణంగా నాణ్యమైన వైద్యం అందడం లేదని అన్నారు. అంతే కాకుండా హాస్పటల్లో ఉన్న బెడ్లని రిపేర్ చేయాలని బెడ్ షీట్లు పిల్లో లు కొత్తవి ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు స్వీపర్సు, ఎంఎన్ఓ, సెక్యూరిటీ గార్డు అదనపు ల్యాబ్ టెక్నీషియన్స్ కూడా ఇక్కడ అవసరం ఉందని పేర్కొన్నారు. తక్షణమే సీహెచ్ సి ఆసుపత్రికి కావలసినటువంటి సిబ్బందిని పరికరాలని ప్రభుత్వం నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా ప్రజలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి, వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్, పార్టీ సీనియర్ నాయకులు సువ్వ వెంకటేష్, ఎన్నమల్ల నారాయణ మూర్తి, తాటి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్డర్ కేసులో 17 మందికి జీవిత ఖైదు




మోత్కూర్ 18 ఫిబ్రవరి( క్రాంతి న్యూస్ )మర్డర్ కేసు విషయంలో నల్గొండ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ స్టేషన్ కోర్ట్ 18 మందికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ఆజీంపేటలో బట్ట లింగయ్య మర్డర్ కేసులో 2017 లో దసరా రోజున లింగయ్య దాడి చేసి, హత్య చేసిన సంఘటనలో 18 మంది పై కేసు నమోదు అయింది. మంగళవారం కోర్ట్ తీర్పు వెల్లడించింది. బట్ట లింగయ్య హత్య కేసులో ముద్దయులుగా వున్న 18 మందిని నేరస్తులుగా నిర్ధారిస్తూ, నల్గొండ ఎస్సీ, ఎస్టీ స్పెషల్ సెషన్ కోర్టు జీవత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. ఈ తీర్పులో లింగయ్యను కొట్టి చంపిన 18 మంది నిందితుల్లో ఒకరు చనిపోగా,17 మందికి జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ.6 వేల జరిమానా కోర్టు విధించింది. ఈ నిందితులును నల్లగొండ జైలుకు తరలించారు. తీర్పు వెలువడిన నేపథ్యంలో ఆజీంపేట గ్రామంలో పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు బందోబస్తును చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

# వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానికి కీలక పాత్ర

## క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం

## ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని... ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు , ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ – 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు.

లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్ లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు.

ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్) , ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ ఎల్ సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.




# భవిష్యత్తు బిజెపిదే

## బీజేపీ పార్టీ లో చేరిన ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్.

వికారాబాద్ 18,ఫిబ్రవరి (క్రాంతి న్యూస్ ):భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరిన, వికారాబాద్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్.

# మోత్కూర్ మండల గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా



మోత్కూర్ 18 ఫిబ్రవరి( క్రాంతిన్యూస్):
మోత్కూర్ మండలంలోని గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఓటర్ల జాబితా వివరాలను ఎంపీడీవో బాలాజీ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. పాటిమట్ల 1190, సదర్శాపురం 1006, దాచారం 1869, పొడిచేడు 1769, 1168, 1971, పాలడుగు 1576, ముషిపట్ల 988, పనక బండ 718, రాగి బావి 495, మొత్తం ఓటర్లు 12,750 మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు.

# పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

## నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్): పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకాలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. కేవలం పదవ తరగతి మాత్రమే ప్రామాణికంగా తీసుకోరాదని, పదవ తరగతి అనేది ఒక మెట్టు మాత్రమే పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని అన్నారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని,పదవ తరగతి చదువుకునేటప్పుడు ఒక మంచి ఇంజనీర్ అవుదామని అనుకున్నాను, తర్వాత నా లక్ష్యాలను మార్చుకొని పట్టుదలతో చదివి ఐఏఎస్ సాధించానని తన అనుభవాన్ని విద్యార్థులతో కలెక్టర్ పంచుకున్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు మరియు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హవర్స్, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నియమించి నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక దృష్టి సాధించాలని, హాస్టల్లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ లు సైదులు, నాగరాజు శేఖర్, నాగరాజు, విజయ భాస్కర్, శ్యాం చందర్ రావు లు విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో వివిధ సబ్జెక్టుల్లో మెలకువలు నేర్పారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు హనుమంతరావు, సునీత, హెచ్ డబ్ల్యు ఓ లు గజ్వేల్ శ్రీనివాస్, పద్మావతి, శశిరేఖ, కౌసల్య,రామ నరసయ్య, స్వప్న, కార్యాలయ సిబ్బంది నరసింహారావు, పార్వతి శశికళ, హేమంత్ మరియు సాయి తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ దేవతల పూజ సందర్భంగా,మోమిన్ కుర్దు గ్రామాన్ని సందర్శించిన, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.

వికారాబాద్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్): వికారాబాద్ జిల్లా



ధారుర్ మండలం మోమిన్ కుర్థు గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులను కలిసిన అనంతరం నాయకులు మనోహర్ రెడ్డి ఇంట్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజి మార్కెట్ చైర్మన్లు రాములు, సంతోష్ కుమార్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాజుగుప్త,మండల బీసీ సెల్ అధ్యక్షులు యాదయ్య, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు లింగారెడ్డి, మోమిన్ కుర్దు గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కృష్ణ గౌడ్ నాయకులు రవి కుమార్, శేఖర్ రెడ్డి, ప్రభు గౌడ్, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, వెంకటయ్య గౌడ్, యువ నాయకులు శశాంక్ మహేష్, వంశీ శీను, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంజన కోర్టీ యార్డులో ఐకాన్ ఐవిఎఫ్ ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించిన డాక్టర్ నల్ల కావ్య గౌడ్



మేడ్చల్ , ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్): మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయలో సంజన కోర్టీ యార్డ్ లో ఐకాన్ ఐవిఎఫ్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఫెర్టిలిటీ మరియు గైనిక్ సమస్యల పైన క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ నల్ల కావ్య గౌడ్ మాట్లాడుతూ నేటి దైనందిక జీవితంలో అనేక రకాల పని ఒత్తిళ్లు, జంక్ ఫుడ్డు మరియు శారీరక శ్రమ లేకపోవడం వల్ల దంపతులలో సంతానం లేని సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ సమస్యలను అధిగమించాలంటే సరియైన డాక్టర్ సంప్రదించి వారిచ్చే ట్రీట్మెంట్ చేసుకుంటే సంతానంలో లేమి సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. ఈ సమస్య పట్ల ఎవరూ కూడా నిరాశ చెందకూడదని నేటి యుగంలో రకరకాల వైద్య పద్ధతులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలియజేశారు. మనోధైర్యం కోల్పోకుండా సరైన సమయంలో చికిత్సను తీసుకొని తల్లిదండ్రులు కావాలనే కలను నిజం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె సంజన కోటి చైర్మన్ ప్రభాకర్ గౌడ్ మరియు ప్యానల్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# శాంతి భద్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎమ్మార్వో గిరిబాబు

## సిబ్బందికి సూచనలు తెలియజేసిన ఎమ్మార్వో




వెంకటాపూర్ 18 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్):శాంతి భద్రతల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వెంకటాపూర్ ఎమ్మార్వో గిరిబాబు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్లోని సిబ్బందికి తగు సూచనలు చేస్తూ సీసీ కెమెరాల పనితీరు ఎఫ్ ఐ ఆర్ నమోదు ప్రక్రియ మరియు నైట్ పెట్రోలింగ్ రిజిస్టర్ ని తనిఖీ చేశారు. ముఖ్యంగా ప్రజల పట్ల ఫ్రెండ్లీగా ఉంటూ ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను పటిష్ట పరచాలని పేర్కొన్నారు. రానున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి సంఘవిద్రోహ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసులకు ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలను మరియు రౌడీ షీటర్ లను బైండ్ ఓవర్ చేయుట లైసెన్స్ తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించుట తదితర విషయాలలో ముందస్తుగా జాగ్రత్తలు వహించాలని స్థానిక ఎస్సై కి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్టేషన్లోని పలు రికార్డ్స్ పరిశీలించి సక్రమంగా అమలు చేస్తున్నందున స్థానిక ఎస్ఐ ని మరియు సిబ్బందిని ఆయన అభినందించారు. ఆయన వెంట ఆర్ఐ ఉన్నారు

## మిర్చి మార్కెట్లో యూట్యూబర్ల మాయాజాలం

కారేపలి, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):కారేపల్లి పబ్లిక్ న్యూస్ 12-02-2025 న అమ్మంపాలెం కొణిజర్ల మండలానికి చెందిన గూగుల్ సైదులు అనే రైతు ఖమ్మం మిర్చి యార్డ్ కి 44 బస్తాలు భీష్మ సరుకు తీసుకొని రాగ,మార్కెట్ మందం గా ఉండడం తో తీసుకొచ్చిన సరుకు సరియైన ధర పలకడం లేదు అని వడి నేస్తం అగ్రికల్చర్ యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు ప్రశాంత్ కి ఫోన్ చేయగా మార్కెట్ లో కొనేవారు లేరు అని షార్ట్ వీడియో తీసి పంపమని చెప్తే రైతు తీసి పంపాడు. ఈ వీడియోనీ యూట్యూబర్ ప్రశాంత్ కక్ష సాధింపు చర్యగా మిగతా యూట్యుబర్లకు పంపించి రైతు వాట్సాప్ గ్రూప్ లలో పంపమని చెప్పి రైతులను పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నించారు.మరుసటి రోజు సదరు డీలర్ మరియు కంపెనీ వారు మిర్చి యార్డ్ కి వెళ్లి విచారణ చేయగా క్వింట 11800/- రూపాయలకు పోయిందని దడవాయి పట్టిని సంపాదించారు.ఈ విధంగా రైతులను నిజాలను అబద్ధాలుగా చిత్రీకరించి చూపించడం జరిగింది. ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేసే వారిని ఊరికే వదలకూడదని సదరు డీలర్ మరియు కంపెనీ వారు సంబంధిత అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు..

KR TV క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# పంచాయతీ ఎన్నికలలో, దివ్యాంగులకు రిజర్వేషన్ లు కల్పించాలి

## బి వి హెచ్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, గిద్దె రాజేష్ డిమాండ్.

క్రాంతి న్యూస్/ :పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుంటే పరిగి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభిస్తామని వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రంలో నిర్వహించిన భారత హక్కుల పరిరక్షణ పరిగి మండల రాజ్యాధికార సాధన సభలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాజస్థాన్ చతిస్ ఘడ్ తరహాలోనే తెలంగాణలోనూ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటం ఆగబోదని స్పష్టీకరణ



పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుంటే పరిగి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు మంగళవారం వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రంలో సంఘం సంఘం మండల అధ్యక్షులు పసుల చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి పరిగి మండల రాజ్యాధికార సాధన సభకు ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల 6000 పెన్షన్ పెంచడంతోపాటు ఆర్టీసీలో వికలాంగులకు 100 శాతం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని నాడు పిసిసి అధ్యక్షుని హోదాలో మునుం పెట్టి మరి వికలాంగులకు హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి వికలాంగుల ఓట్లతో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 14 నెలల పాలనలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడమే అడుగడుగున వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శిస్తూ వికలాంగుల సమాజాన్ని చిన్న చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్నారు అనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోను పరిశ్రమల రంగంలో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకువచ్చిన ఎం ఎస్ ఎం ఈ,పాలసీల్లో వికలాంగులకు రిజర్వేషన్ లేకుండా చేసిందని ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన ఉచిత ప్రయాణ హామీని నేటి వరకు నెరవేర్చలేదని అధికారంలోకి వస్తే రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వికలాంగుల సమాజాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే నేటి వరకు ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా తెలంగాణలో వికలాంగుల అట్రాసిటీ చట్టం అమలును గాలికి వదిలేసిందని ఆఖరికి డిసెంబర్ 3 అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించే వికలాంగులు క్రీడలకు గత ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు 70 వేలు కేటాయిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 70 లను 50 వేలకు గురించి వికలాంగుల సమాజం పట్ల వివక్ష ప్రదర్శించారని అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ 2024 మేనిఫెస్టోలో పేజి నెంబర్ 9 ఐటెం నెంబర్ 8లో గతంలో తమ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాలైన రాజస్థాన్ చతిస్గడ్ ల తరహాలోనే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వికలాంగులకు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించకుండానే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపుతామన్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారి ప్రకటనను భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి స్వాగతిస్తుందని బీసీలతో పాటే తెలంగాణలో పైసా ఖర్చు లేకుండా తెలంగాణలో ఉన్న 12769 గ్రామ పంచాయితీల్లో 25 వేల 538 మంది వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించి ఏఐసీసీ వికలాంగులకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సంఘం పరిగి మండల అధ్యక్షులు పసుల చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి పాల్గొన్న వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుదీర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ సాధన కోసం తమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో ఎంతటి పోరాటానికైనా శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు సంఘం పరిగి మండల అధ్యక్షులు పసుల చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ సంఘం పరిగి నియోజకవర్గ ఇంచార్జ్ ఇప్పటూరి లక్ష్మయ్య దోమ మండల అధ్యక్షులు చుక్కయ్య సంఘం యువజన విభాగం నాయకులు సిద్దు పరిగి మండల ఉపాధ్యక్షులు నారాయణ తదితరులు పాల్గొన్నారు

# నన్ను భయపెట్టలేరు..

## మంచు మనోజ్ సంచలనం..



క్రాంతి న్యూస్ / మంచు ఫ్యామిలీలో గొడవలు ఇంకా కంటిన్యూ అవుతున్నాయి. కొద్ది రోజులుగా సైలెంట్‌గా ఉన్నారనుకుంటే.. ఇప్పుడు మళ్లీ రచ్చకెక్కారు. తాజాగా మంచు మనోజ్ మీడియాకు సంచలన వీడియో రిలీజ్ చేశాడు. తన తండ్రి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ ఆరోపించారు. అంతేకాదు.. బోగస్ కేసులు పెట్టించి, దాడులు చేయిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇంతకీ మళ్లీ వివాదం ఎందుకు రగిలింది..

తిరుపతి ఘటన తరువాత మరోసారి మంచు మనోజ్ స్పందించారు. తన తండ్రి మోహన్ బాబును ఉద్దేశించి సంచలన వీడియో రిలీజ్ చేశారు. తాను చేస్తున్న పోరాటాన్ని పక్కదోవ పట్టించేందుకు నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేయాలో అన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తానేదో భయపడుతున్నానని అనుకుంటున్నారేమోనని.. ఈ జన్మలో అది జరగదన్నారు. తన మీద, తన భార్య భూమా మౌనిక మీద ఇప్పటి వరకు 32 కేసులు పెట్టారని.. ఇంకా ఎన్ని కేసులు పెట్టిస్తారో కూడా తెలియదన్నారు మనోజ్.

ఢిల్లీ , హైదరాబాద్, తిరుపతిలో కోట్లు రూపాయలు ఇచ్చి వారి మనుషులతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని మనోజ్ తన తండ్రిపై ఆరోపణలు గుప్పించారు. కలెక్టర్ ఆఫీసుల్లో ఫిర్యాదు చేశారని.. బోగస్ కేసులు అనేక పెట్టారన్నారు. బౌన్సర్లతో స్టూడెంట్స్‌పై దాడి చేయిస్తున్నారని మనోజ్ ఆరోపించారు. సోమవారం రాత్రి తాను రిసార్ట్స్‌లో రాబోయే సినిమా గురించి డిస్కషన్ చేస్తుంటే.. పోలీసులు వచ్చి ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇంత మంది ఇక్కడ ఎందుకు ఉన్నారంటూ పోలీసులు తమను ఇబ్బందిపెట్టారన్నారు. దీంతో పోలీస్ స్టేషన్‌కి వెళ్లి మాట్లాడుదామని.. తానే స్వయంగా పీఎస్‌కు వెళ్లినట్లు మనోజ్ చెప్పారు. పీఎస్‌లో సీసీ కెమెరా ఎదురుగా మాట్లాడానని.. తమను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారో చెప్పాలని పోలీసులను ప్రశ్నించానన్నారు. సోమవారం రాత్రి తన విషయంలో జరిగిన ఘటనపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని మనోజ్ తెలిపారు. తన వద్దనున్న ఆధారాలను ఎస్పీకి అందజేస్తానన్నారు.

# చిన్నపిల్లను బడికి పంపుతరా..?

**-చిన్నారి తల్లితో అంగన్వాడీ టీచర్ దురుసు ప్రవర్తన**

**- ములుగులోని సుభాష్ కాలనీ సెంటర్ లో ఘటన**

**- విచారణ చేపట్టిన సీడీపీవో**



క్రాంతిన్యూస్ /బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాల్సిన అంగన్వాడీ టీచర్లు కేంద్రానికి వచ్చే వారితో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. చిన్నారిని అంగన్వాడీ కేంద్రానికి పంపిన తల్లి మధ్యాహ్నం క్షేమసమాచారాలు అడిగేందుకు ఫోన్ చేస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఆరోపించారు. ఈ విషయంపై సీడీపీవో, డీడబ్ల్యూవోలకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగులోని గడిగడ్డ అంగన్వాడీ కేంద్రాన్ని సుభాష్ నగర్ లో నిర్వహిస్తున్నారు. అయితే అదే ప్రాంతంలో నివాసముంటున్న కె.కావ్య తన మూడేళ్ల చిన్నారిని సోమవారం అంగన్వాడీ కేంద్రానికి తీసుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో తన కూతురి క్షేమసమాచారం తెలుసుకునేందుకు అంగన్వాడీ టీచర్ కు ఫోన్ చేశారు. అయితే ఇంత చిన్న అమ్మాయిని పంపిస్తారా..? ఈ అమ్మాయి స్కూల్ లో ఉంటదా..? అంటూ దురుసుగా మాట్లాడింది. ఈ విషయాన్ని చిన్నారి తల్లి తన అత్తమ్మకు తెలిపి ఇరువురు కలిసి మంగళవారం ఉదయం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లారు. సెంటర్ కు తమ బిడ్డను పంపాలా వద్దా అని అడగగా మళ్లీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్నితన భర్త అరవింద్ కు తెలియజేయడంతో వెంటనే సీడీపీవోతోపాటు జిల్లా సంక్షేమ అధికారిణికి ఫిర్యాదు చేశారు. సీడీపీవో శిరీష స్పందించి సూపర్ వైజర్ కావ్యను సుభాష్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రానికి పంపించి విచారణ జరిపించారు. తప్పు ఒప్పుకున్న టీచర్ చిన్నారి తల్లికి క్షమాపణ చెప్పారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని సూపర్ వైజర్ టీచర్ ను హెచ్చరించారు. కాగా, తన మూడేళ్ల బిడ్డను అంగన్ వాడీ కేంద్రానికి పంపితే సక్రమంగా చూసుకోలేదని, తమపై దురసుగా ప్రవర్తించిందని, సదరు టీచర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# ఒబి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను కోరిన ఏఐటీయూసీ నాయకులు కడారి సునీల్

క్రాంతి న్యూస్ / సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను సానుకూలతతో ఆలోచించి స్పందించాలని శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు . ఏఐటియూసి డిస్టిక్ జనరల్ సెక్రటరీ.. కడారి సునీల్ విజ్ఞప్తి. రాజకీయాలకు ట్రేడ్ యూనియన్లకు అతీతంగా ఓపెన్ కాస్ట్ ఓబి కంపెనీలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు స్వచ్ఛందంగా చేస్తున్న సమ్మెకు



ఏఐటియూసీ పెద్దపల్లి జిల్లా సమితి పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ కార్మికులకు పూర్తి మద్దతు ప్రకటించారు.. ఈ సమ్మె కార్మికులు విజయం సాధించాలని కార్మికులకు తమ వంతు కర్తవ్యం గా ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని కాంట్రాక్టు ఓబి కార్మికులకు భరోసానిచ్చారు. స్థానిక రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కానుసింగ్ జోక్యం చేసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పోనివ్వకుండా కాంట్రాక్టర్లతో సింగరేణి యాజమాన్యంతో ప్రిన్సిపుల్ ఎంప్లాయర్ గా మాట్లాడించి మెరుగైన వేతన ఒప్పందం. చేయిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఓబి కాంట్రాక్టర్లు వారి ఇష్టం వచ్చినట్టుగా డీజీఎంఎస్ నాంస్కు విరుద్ధంగా. తవ్వకాలను చేస్తూ. పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ పారిశ్రామిక అభివృద్ధికి విరోధులుగా తయారవుతూ ధనార్జనే ధ్యేయంగా తెలంగాణ వనరులను దోచుకు పోతున్నారని కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడం లేదని దీనిని గుర్తించి సరైన వేతన ఒప్పందం కుదిరించి ఓబీ కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ప్రజా ప్రతినిధులకు ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజా బహుజన యుద్ధ నౌక ప్రజా గాయకుడు ఏపూరి సోమన్నను కలిసినా బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్



క్రాంతి న్యూస్ :ప్రజా బహుజన యుద్ధ నౌక ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న గారిని కలిసి మెదక్ జిల్లా బహుజన సన్నాహక సమావేశం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల్ బీసీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ మరియు మలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య బిజిఆర్ అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి పెద్ద నరసన్న గుర్రాల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా సంస్థ అధినేత నరేందర్ రెడ్డిని ఓడించండి

### ప్రజా సంఘాల నాయకుల డిమాండ్,

కాటారం , ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంగళవారం కాటారంలో పత్రికా విలేకరుల



సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు దయ్యం పోచయ్య మాట్లాడుతూ,, కరీంనగర్ నిజాంబాద్ మెదక్ అదిలాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని ఓడించాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు నరేందర్ రెడ్డి అనే ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత తెలంగాణ.ఆంధ్ర ప్రదేశ్. వ్యాప్తంగా సుమారుగా 60, బ్రాంచీలను నడిపిస్తున్నాడు. అందులో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులను ఫీజుల పేరుతో అనేక ఇబ్బందులకు గురి చేసేవాడని

కేవలం తన స్వార్థం కోశం వ్యాపారమైన విద్యా సంస్థలను అభివృద్ధి చేసుకోవడానికి తప్ప నిరుద్యోగుల సమస్యల మీద కనీస అవగాహన లేనటువంటి వ్యక్తి నరేందర్ రెడ్డి ఈయన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే గతంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి తన విద్యాసంస్థల్ని అభివృద్ధి చేసుకోవడంలో దృష్టి పెట్టినట్టుగా నరేందర్ రెడ్డి కూడా ఈసారి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా గెలిస్తే తన విద్యా సంస్థల అభివృద్ధి కోసమే పని చేస్తాడు తప్ప గ్రాడ్యుయేట్స్ గురించి కౌన్సిల్లో ఎలాంటి ప్రస్తావన తీసుకురాడని అందుకోసం గ్రాడ్యుయేట్స్ వ్యక్తులుగా ఆలోచించి తమ ఓటు హక్కును మంచి వ్యక్తికి వేసి నరేందర్ రెడ్డిని ఓడించాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు అంతేకాకుండా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది కాబట్టి తన వ్యాపారమైనటువంటి విద్యా సంస్థలను అభివృద్ధి చేసుకుంటూ ప్రైవేట్ యూనివర్సిటీలకు పర్మిషన్లు తెప్పించుకోవడం తప్ప తనకు విద్యార్థుల పట్ల గాని నిరుద్యోగుల పట్లగానే మానవత్వం ఉండదని అందుకొరకే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి వ్యతిరేకంగా గ్రాడ్యుయేట్స్ ఆలోచన చేసి మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని ప్రజా సంఘాల తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అక్కల బాపు పీక కిరణ్,అయితే బాపు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లలో రైతుల నుండి వసూలు చేస్తున్న చార్జీలను పరిశీలిస్తున్న టిజి రైతు కార్మికుల బృందం






వరంగల్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):పంజాబ్ హర్యానా చండీగఢ్ వ్యవసాయ మార్కెట్లలో వసూలు చేస్తున్న చార్జీలను పరిశీలిస్తున్న తెలంగాణ రైతు కార్మిక సంఘాల ప్రతినిధి బృందం,వ్యవసాయ మార్కెట్లలో రైతుల నుండి వసూలు చేస్తున్న చార్జీలను అదేవిధంగా కార్మికులకు చెల్లిస్తున్న చార్జీల వివరాలను హర్యానా, పంజాబ్ ,చండీగఢ్ వ్యవసాయ మార్కెట్లలో చెల్లిస్తున్న విధానాలను పరిశీలించేందుకు తెలంగాణ వ్యవసాయ మార్కెట్లోని దడువాయిల యూనియన్ నాయకులు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సరసాని సురేందర్ రెడ్డి, కార్యదర్శి నేనావత్ రవికుమార్ ఉపాధ్యక్షులు వాసం సంజీవ కుమార్ కోశాధికారి బోనాల వీరన్నతో పాటు ఏఐకేఫ్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ సింగ్ బంగు జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు మరియు చండీగఢ్లో ఉన్న ఏఐకేఫ్ ఇతర నాయకులు పాల్గొని ఆయా మార్కెట్లలోని కార్యదర్శులను కమిషన్ ఏజెంట్లను మరియు రైతులను కలుసుకొని ఇక్కడి మార్కెట్ వర్గాలు చెల్లిస్తున్న రైతుల నుంచి వసూలు చేస్తున్న చార్జీలను పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు పర్యటనలో కమిషన్ ఏజెంట్లను రైతులను కలుసుకొని ఇక్కడ రైతులు చెల్లిస్తున్న చార్జీలను మరియు కార్మికులకు వ్యాపారాలు చెల్లిస్తున్న చార్జీలను ప్రభుత్వ ఏజెన్సీలు చెల్లిస్తున్న చార్జీలను సమీక్ష చేశారు. నిన్న ఈరోజు పర్యటన కొనసాగింది త్వరలోనే దీని యొక్క వివరాలను మీడియా ద్వారా వ్యవసాయ శాఖ అధికారులకు మార్కెటింగ్ అధికారులకు తెలియజేస్తామని మోర్తాల చందర్ రావు గారు పత్రిక ప్రకటనకు తెలియజేశారు.

## వినియోగదారుల సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

### ఎస్బిఐ మినీ బ్యాంక్ ను ప్రారంభించిన ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ దిలీప్ కుమార్.



గార్ల, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):స్థానిక నెహ్రూ సెంటర్ పోస్ట్ ఆఫీస్ రూట్ డ్రీమ్ ఆన్ లైన్ సెంటర్ లోఎస్బిఐ బ్యాంకు అనుసంధానంతో ఏర్పాటుచేసిన వినియోగదారుల సేవా కేంద్రా (మినీ బ్యాంక్ )ని ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ దిలీప్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గార్ల మండల ప్రజలు వినియోగదారుల సేవా కేంద్రాల సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకులో రద్దీని,బ్యాంకు సిబ్బందుల పని ఒత్తిడితగ్గించుట,రుణాల అలసత్వాన్ని వేగవంతం చేయుట కొరకు మినీ బ్యాంకుల ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశంఅన్నారు. బ్యాంకులలో చేయవలసిన లావాదేవీలన్ని మినీ బ్యాంకులో ఆ సదుపాయం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు బోగ్గారపు నాగేశ్వరరావు,బ్యాంక్ సిబ్బంది, పట్టణ పుర ప్రముఖులు మాళోత్ శాంతికుమార్,హరినాయక్, ప్రకాష్,నరేష్,వీరభద్రం,మురళి, ప్రశాంత్, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.




# జనగామ తిరుపతి నిర్మించిన

### అహం బ్రహ్మాస్మి' ఆధ్యాత్మిక లఘు చిత్రాన్ని విడుదల చేసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



రామగుండం, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):అయ్యప్ప స్వామి వారి మహిమలు తెలిపే అహం బ్రహ్మాస్మి లాంటి ఆధ్యాత్మిక లఘు చిత్రాలు మరిన్ని రావాలి అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అకాంక్షించారు. ఈమేరకు సోమవారం అర్ధరాత్రి గోదావరి ఖని ఎం ఎల్ ఏ క్యాంప్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి నిర్మాత గా వ్యవహరించిన అహం బ్రహ్మాస్మి లఘుచిత్రాన్ని విడుదల చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు నిర్మాత జనగామ తిరుపతి, దర్శకుడు దూబాసి రాకేష్ మరియు నటి నటులను సాంకేతిక నిపునులను అభినందించారు. ఈచిత్రాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలిఅని కోరారు. ఈ సందర్భంగా ఈచిత్రం విజయవంతం కావాలి అని దేవాలయాలలో వేద పండితులు భ్రహ్మ శ్రీ రాంపెల్లి వామన శర్మ వాణమామలై రామాచార్యులు, పాపిట్ల రాజనరేంద్ర శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూజారులు వణమామలై రామాచారి, అట్లూరి శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు అసిఫ్ పాష , ఈదునూరి మల్లేష్, ఫకృద్దీన్, జనగామ క్రాంతి,అస్రఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

వికారాబాద్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):మంగళవారం చేపట్టాలని తెలిపారు.




జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుదీర్ , తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, , జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల

హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలంలో రానున్న మూ డు నెలలలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు

ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల




సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్సు లో ట్రిని కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి. సివిల్ సప్లయ్ మోహన్ బాబు, ఎస్ ఇ ఎలక్ట్రిసిటీ లీలావతి, మిషన్ బగీరథ చాల్మా రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు ఓపెన్ క్యాటగిరిలో జంగాలపల్లి విద్యార్థి




ములుగు జిల్లా ., ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు ఓపెన్ క్యాటగిరిలో ములుగు మండలం జంగాలపల్లి విద్యార్థి తుమ్మల హర్షవర్ధన్ ఎంపిక కావడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు శ్యామల శ్రీనివాస్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్ ) ములుగు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంట్రెన్స్ లో జిల్లాస్థాయిలో 15 మందిని ఎంపిక చేయడం జరిగింది .ఇందులో ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు ఓపెన్ క్యాటగిరిలో ఈ విద్యార్థి అర్హత సాధించాడని ఆయన అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ,విద్యను అందించడం జరుగుతుందని మా పాఠశాల నుండి ఈ విద్యార్థి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించే విధంగా ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థునీ తండ్రి తుమ్ముల సంజీవ, పాల్గొన్నారు

# మీకూ కీళ్ల నొప్పులు, జుట్టు రాలడం సమస్యలు ఉన్నాయా?

హెల్త్ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్ ):శరీరానికి విటమిన్ డి చాలా ముఖ్యం. అయితే కొందరిలో ఈ విటమిన్ వివిధ కారణాల వల్ల లోపిస్తుంది. విటమిన్ డి లోపం వల్ల గుండె సమస్యలు వస్తాయి. శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా పనిచేయడానికి రోజుకు 20-40 mg/ml విటమిన్ డి అవసరం. దీని కంటే తక్కువ మొత్తం ఉంటే అది శరీరంలోని వివిధ అవయవాల పనితీరుకు అంతరాయం కలిగిస్తుంది. శరీరంలో విటమిన్ డి లోపిస్తు పలు లక్షణాల ద్వారా పసిగట్టవచ్చు. దీన్ని సకాలంలో అర్థం చేసుకుని, జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. లేదంటే పెద్ద పెద్ద సమస్యలు దాడిచేస్తాయి. మీ శరీరంలో తగినంత విటమిన్ డి లోపిస్తే ఎలా తెలుసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం..

భరించలేనంతగా కండరాల నొప్పి

కండరాల నొప్పి విటమిన్ డి లోపం వల్ల తలెత్తుతుంది. చాలా మంది దీనిని అలసిపోయినట్లుగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. ఒక్కోసారి అది కాకపోవచ్చు. తగినంత విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా ఈ సమస్య తగ్గకపోతే, వెంటనే జాగ్రత్తగా ఉండాలన్నమాట.



నుదుటి మీద విపరీతంగా చెమట

వేసవిలో చెమట పట్టడం అసాధారణం కాదు. కానీ ఇతర సమయాల్లో కూడా మీ నుదిటిపై ఊహించని విధంగా చెమటలు పడటం జరిగితే మాత్రం అలర్ట్ అవ్వాల్సిందే. ఈ విటమిన్ సెరోటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి, మెదడు సరైన పనితీరుకు చాలా అవసరం. ఈ హార్మోన్ మానసిక స్థితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. విటమిన్ డి సరిపడా లేకపోవడం వల్ల మానసిక స్థితిలో మార్పులు, ఆందోళన, నిరాశ కూడా సంభవించవచ్చు.

జుట్టు రాలడం

విటమిన్ డి లోపం వల్ల కూడా జుట్టు రాలడం సంభవిస్తుంది. చాలా మంది దీనిని జన్యుపరమైన సమస్యగా భావిస్తారు. అయితే ఇది విటమిన్ డి లోపం వల్ల కూడా సంభవిస్తుంది. ఈ విటమిన్ లోపం తలలో ఫోలికల్స్ ఏర్పడటానికి దారి తీస్తుంది. ఫలితంగా జుట్టు సమస్యలు రావడం ప్రారంభమవుతుంది. అలాగే శరీరంలోని వివిధ భాగాలంలో కీళ్ల నొప్పి రావడం కూడా విటమిన్ డి లోపం లక్షణాలలో ఒకటి. కడుపు ఉబ్బరం, విరేచనాలు, మలబద్ధకం వంటి సమస్యలు కూడా ఈ విటమిన్ లోపం వల్ల రావచ్చు.

విటమిన్ డి లోపం అధిగమించాలంటే..

విటమిన్ డి సూర్యకాంతి నుండి లభిస్తుందని దాదాపు అందరికీ తెలుసు. రోజుకు 15-30 నిమిషాలు ఎండలో గడపడానికి ప్రయత్నించాలి. ఉదయం 7-10 గంటల మధ్య వచ్చే సూర్యరశ్మి ఇంకా మంచిది. అలాగే ఆహారంలో తగినంత మొత్తంలో విటమిన్ డి ఉన్న ఆహారాలను తీసుకోవాలి. అంటే చేపలు, పుట్టగొడుగులు, పాల ఉత్పత్తులు, గుడ్డు సొనలు, ధాన్యపు ఆహారాలు వంటివి. సమస్య సహజంగా పరిష్కారం కాకపోతే, తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి.

# మద్యం తాగితేనే ఆ సమస్య వస్తుందనుకుంటే పొరబడినట్లే.



హెల్త్ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్): ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి.. కొవ్వు కాలేయం క్రమంగా మొత్తం శరీరాన్ని దెబ్బతీస్తుంది. సకాలంలో చికిత్స అందకపోతే, రోగి ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది. అయితే ఫ్యాటీలివర్ ను రెండుగా విభజిస్తారు. ఫ్యాటీ లివర్ సమస్యను ఆల్కహాలిక్, నాన్ ఆల్కహాలిక్ గా పేర్కొంటారు. మద్యం తాగేవారిలో ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. మద్యం తాగని వారిలో కనిపించేది సమస్యను నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్‌గా పేర్కొంటారు. ఏదీ ఏమైనా ఫ్యాటీ లివర్ సమస్యను తీవ్రంగా పరిగణిస్తారు.. అయితే.. లివర్ సమస్యల్లో ఆల్కహాల్ ఫ్యాటీ లివర్ ఎక్కువగా ఉంటుంది. అయితే.. కొవ్వు కాలేయం ఏర్పడటానికి అనేక కారణాలు ఉండవచ్చు. కొవ్వు కాలేయ సమస్యకు కారణమయ్యే విషయాలు ఏమిటి..?

కొవ్వు కాలేయం కారణాలు..

కొవ్వు కాలేయం ఆల్కహాల్ వల్ల మాత్రమే కాకుండా అనేక ఇతర కారణాల వల్ల కూడా వస్తుంది. అధిక బరువు, బొడ్డు కొవ్వు (బెల్లీ ఫ్యాట్) అధికంగా ఉండటం వల్ల కూడా కొవ్వు కాలేయ సమస్య వస్తుంది. అధిక రక్తపోటు కారణంగా కూడా కొవ్వు కాలేయ సమస్య రావచ్చు. డయాబెటిస్ వల్ల కూడా ఫ్యాటీ లివర్ రావచ్చు. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల కూడా ఫ్యాటీ లివర్ సమస్య రావచ్చు. అధిక ట్రైగ్లిజరైడ్ కారణంగా కూడా కొవ్వు కాలేయ సమస్య రావచ్చు.

ఫ్యాటీ లివర్‌లో ఎలాంటి ఆహారం తీసుకోవాలి?

ఫ్యాటీ లివర్‌ను నివారించడానికి, మీ రోజువారీ ఆహారంలో ఫైబర్ ఆహారాలను చేర్చుకోండి.

రోజూ 2 నుండి 4 లీటర్ల నీరు త్రాగాలి.

శుద్ధి చేసిన నూనె, శుద్ధి చేసిన ఆహారాలు, తీపి ఉత్పత్తులకు దూరంగా ఉండాలి.. లేదా వీలైనంత తక్కువగా తీసుకోండి.

సలాడ్, గింజలు,విత్తనాలు తినండి.

వ్యాయామం..

రోజూ వ్యాయామం చేయండి. వ్యాయామం చేయడం వల్ల శరీరంలో ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. ఇది ఫ్యాటీ లివర్‌తో సహా అనేక వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 30 నుంచి 60 నిమిషాల వరకు వ్యాయామం చేయాలి. 20 నిమిషాలు నడవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది.ఇది కొవ్వు కాలేయ సమస్యను తగ్గిస్తుంది.

# రోగనిరోధక శక్తి పెంచే ఆహారం ఇదే





హెల్త్ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్): మళ్లీ సీజనల్ వ్యాధులు సంక్రమించే పరిస్థితులు కనబడుతున్నాయి. ప్రస్తుతం చైనాలో HMPV కేసుల సంఖ్య పెరుగుతున్నాయి. పొరుగు దేశాల్లో పరిస్థితుల నేపథ్యంలో శరీర రోగనిరోధక శక్తిని పెంచుకునే ఆహారం తీసుకోవాలి. అవేంటో తెలుసుకుందాము.ఆకు కూరలులో పాలకూర వంటివి తీసుకుంటుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు డ్రై ఫ్రూట్స్, నట్స్ కీలకం.అల్లం, వెల్లుల్లి ఆహారంలో భాగంగా చేసుకుంటుండాలి.పసుపు, మిరియాలు, లవంగాలు, యాలకులు వంటి సుగంధ ద్రవ్యాలు శక్తిని పెంచుతాయి. పాల ఉత్పత్తులు తీసుకుంటుంటే శరీరానికి పోషకాలు అందడమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.పుట్టగొడుగులు, మాంసం, చేపలు, కోడిగుడ్లు తింటే రోగనిరోధక వ్యవస్థకు బలాన్ని చేకూర్చుతాయి.

# నాయిస్ క్యాన్సిలింగ్ హెడ్‌ఫోన్స్ వాడుతారా?

హెల్త్ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):నాయిస్ క్యాన్సిలింగ్ హెడ్ ఫోన్ వాడే అలవాటు ఉందా? ఇవి లేకుండా బయట కాలుపెట్టలేరా? అయితే మీరు రిస్కులో పడ్డట్టే.

ఈ హెడ్‌ఫోన్స్ ధరించినప్పుడు బయటి శబ్దాలు చెవులకు చేరవు. దీంతో, మ్యూజిక్‌ను మరింతగా ఆస్వాదించొచ్చు. అందుకే అనేక మందిని వీటిని నిత్యం వినియోగిస్తుంటారు. అయితే, బయటి శబ్దాలను అడ్డుకోవడంతో ఇతర ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు ఈ తరహా హెడ్‌ఫోన్స్ కారణంగా పరిసరాల్లో ఏం జరుగుతోందనేది తెలియదు. నాయిస్ క్యాన్సిలింగ్ హెడ్‌ఫోన్స్ ధరించినప్పుడు బయటి శబ్దాలు చెవుల పడవు. తీంతో, చుట్టూ ఏం జరుగుతోందనేదానిపై అవగాహన ఉండదు. వీధుల్లో నడుస్తున్నప్పుడు ఇలా జరిగితే యాక్సిడెంట్స్ జరిగే అవకాశం ఉంది. నాయిస్ క్యాన్సిలింగ్‌తో పాటు అత్యధిక శబ్దంలో పాటలు వింటే చెవి వినికిడి శక్తి శాశ్వతంగా తగ్గొచ్చు. ఈ హెడ్‌ఫోన్స్ నిరంతరం వినియోగిస్తే తలనొప్పులు, తలతిరిగినట్టు ఉండటం కూడా అనిపిస్తుంది. కాబట్టి, వీటి వినియోగాన్ని వీలైనంతగా తగ్గించాలని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, మన పరిసరాల్లో 80 డెసీబెల్స్‌కు మించిన శబ్దాలు ఉండకూడదు. ఇక పనిప్రదేశాల్లో శబ్దాలకు 85 డెసీబెల్స్ వరకూ పరిమితి ఉంది. కాబట్టి, ఈ పరిమితులు దాటకుండా ఉంటే చెవుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.ఈ సమస్యలేవీ రాకుండా ఉండాలంటే నాయిస్ క్యాన్సిలింగ్ ఫోన్స్ వాడే వారు ఓ మోస్తరు సౌండ్‌తోనే పాటలు, ఇతర మ్యూజిక్‌ను వినాలి. రోజుకు గంటకు మించి హెడ్‌ఫోన్స్ వాడొద్దు. ఇక ఇయర్ బడ్స్‌కు బదులు ఓవర్-ది-ఇయర్ హెడ్‌ఫోన్స్ వినియోగం చెవులకు శ్రేయస్కరం. నిరంతరం హెడ్‌ఫోన్స వాడకుండా అప్పుడప్పుడూ బ్రేక్ తీసుకుంటే చెవి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇక మంచి నాణ్యత ఉన్న హెడ్‌ఫోన్స్‌తో చెవ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.







# చాంపియన్స్ ట్రోఫీ జలక్.. స్వదేశానికి భారత బౌలింగ్ కోచ్

స్పోర్ట్స్ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్): చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ జలక్ తగిలింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ .. తన స్వదేశానికి వెళ్లాడు. దుబాయ్ నుంచి అతను .. దక్షిణాఫ్రికాకు పయనం అయ్యాడు. మోర్కల్ తండ్రి కన్నుమూశాడు. దీంతో అంత్యక్రియల్లో పాల్గొనేందుకు అతను స్వదేశానికి వెళ్లినట్లు తెలుస్తోంది. సోమవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు బౌలింగ్ కోచ్ మోర్కల్ హాజరుకాలేదు. మోర్కల్ మళ్లీ ఎప్పుడు జట్టుతో కలుస్తాడన్న క్లారిటీ లేదు. అతను లేకపోవడం వల్ల చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా తొలి మ్యాచ్ ఆడనున్నది.



మూడు వారాలు సాగి చాంపియన్స్ ట్రోఫీ శనివారం నుంచి ప్రారంభంకానున్నది. కరాచీలో పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ఉంటుంది. ట్రోఫీ కోసం మొత్తం 8 జట్లు పోటీపడుతున్నాయి. ఇండియా తన మ్యాచుల్ని దుబాయ్‌లో ఆడనుండగా, మిగితా జట్లు పాక్ వేదికల్లో పోటీపడనున్నాయి. 2017లో చాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ గెలుచుకున్నది. 8 ఏళ్ల తర్వాత మళ్లీ సీటీ టోర్నీ నిర్వహిస్తున్నారు.

# ఆ టీమ్‌దే ట్రోఫీ: ఆస్ట్రేలియా లెజెండ్

స్పోర్ట్స్ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):చాంపియన్స్ ట్రోఫీకి టైమ్ దగ్గర పడటంతో ప్రిడిక్షన్స్ మొదలైపోయాయి. బరిలో ఉన్న 8 జట్లు కూడా బలంగా ఉండటం, బడా టీమ్స్ మధ్య కూడా బలాబలాల్లో అంతరం తక్కువే ఉండటంతో ఎవరు విజేతగా నిలుస్తారో కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. భారత్, ఇంగ్లండ్‌తో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా స్ట్రాంగ్‌గా కనిపిస్తున్నాయి. ఆతిథ్య పాకిస్థాన్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు. ప్రిడిక్షన్స్ జోరుగా వైరల్ అవుతున్న ఈ తరుణంలో ఆసీస్ లెజెండ్ మైకేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈసారి కప్పు కొట్టేది రోహిత్ సేనేనని చెప్తున్నారు.



టీమిండియాకు అతడే బలం!

'చాంపియన్స్ ట్రోఫీలో భారత్ చాంపియన్‌గా నిలుస్తుందని అనుకుంటున్నా. కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి ఫామ్‌లోకి రావడం బాగుంది. అతడి ఫామ్ టీమిండియాను కప్పు రేసులో మరింత ముందుంచుతోంది. జట్టుకు అతడే పెద్ద బలం. కప్పు వాళ్లే సొంతం చేసుకుంటారని భావిస్తున్నా. టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు సాధించే బ్యాటర్‌గానూ రోహిత్ నిలుస్తాడనేది నా నమ్మకం. బౌలింగ్‌లో టాప్ వికెట్ టేకర్‌గా ఇంగ్లండ్ స్టార్ సీమర్ జోఫ్రా ఆర్చర్ అవుతాడని అనుకుంటున్నా. టీమ్ పరంగా ఇంగ్లండ్‌కు టైటిల్ గెలిచే అవకాశాలు తక్కువే. కానీ ఆ టీమ్‌లో ఆర్చర్ ఒక సూపర్ స్టార్. ఈసారి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ట్రావిస్ హెడ్ నిలుస్తాడనుకుంటున్నా. అతడి బ్యాట్ నుంచి పరుగుల వరద ఖాయం' అని క్లార్క్ చెప్పుకొచ్చాడు.

# అతడితో జాగ్రత్త.. మన గేమ్‌ను దెబ్బతీయొచ్చు

స్పోర్ట్స్ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):పాకిస్థాన్ ఆతిథ్యంలో జరిగే ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి అంతా సిద్ధమైంది. పాకిస్థాన్‌లో ఆడేది లేదని టీమ్‌ఇండియా తేల్చి చెప్పడంతో.. ఈ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌కు మార్చిన విషయం తెలిసిందే. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాక్ మ్యాచ్ ఈనెల 23న దుబాయ్ వేదికగా జరగనుంది. దీనిపై రోహిత్ సేనను టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ హెచ్చరించాడు. పాక్ క్రికెటర్ ఫకర్ జమాన్ ఉద్దేశించి వ్యాఖ్యలు చేశాడు. "భారత్ నుంచి గెలుపును దూరం చేసిన అనుభవం ఫకర్‌కు ఉంది. అతడితో జాగ్రత్త.. మన విజయావకాశాలను దెబ్బతీయొచ్చు" అని తన యూట్యూబ్ ఛానల్ వేదికగా వెల్లడించాడు.



# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత ప్లేయర్లకు గుడ్ న్యూస్

స్పోర్ట్స్ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉంది. ఈ క్రమంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి టీం ఇండియా ఆటగాళ్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు భారత ఆటగాళ్ల భార్యలు లేదా వారి కుటుంబ సభ్యులు కూడా వారితోనే తీసుకురావచ్చు.

దీని అర్థం కుటుంబ సభ్యులు టోర్నమెంట్ సమయంలో అన్ని మ్యాచ్‌లకు హాజరు కాలేరు. కానీ ఒక మ్యాచ్‌కు మాత్రమే హాజరు అవుతారు. ఇది కాకుండా కుటుంబ సభ్యుల అన్ని ఖర్చులు ప్రయాణం, జీవన వ్యయాలు, ఇతర ఖర్చులు కూడా ఆటగాళ్లే స్వయంగా భరించాలి. బీసీసీఐ



ఉండవచ్చని వెల్లడించింది. దీంతో టీం ఇండియా ఆటగాళ్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మ, రోహిత్ శర్మ భార్య రితికా సజ్దేహ్‌లకు ఇది శుభవార్త అని చెప్పవచ్చు. మాములుగా అయితే టోర్నమెంట్ ఆడే సమయంలో ఆటగాళ్ల కుటుంబాలు వారితో ఉండకూడదనే నిబంధన ఉంది.

ఎన్ని రోజులు అనుమతి..

ఈ ప్రకటన నేపథ్యంలో ఆటగాళ్ల భార్య లేదా వారి కుటుంబంలోని ఎవరైనా సభ్యుడు మైదానంలో కూర్చుని ఛాంపియన్స్ ట్రోఫీని ఆస్వాదించవచ్చు. ఇటీవలే బీసీసీఐ దీనిని నిషేధించింది. ఫిబ్రవరి 20 నుంచి 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారతదేశం తన ప్రయాణాన్ని మళ్లీ ప్రారంభించనుంది. నివేదికల ప్రకారం ఈ నిర్ణయంతో బీసీసీఐ కొన్ని షరతులు కూడా విధించినట్లు తెలుస్తోంది. మొదటి షరతు ఏమిటంటే, ఆటగాళ్ళు తమ కుటుంబ సభ్యులను ఒక మ్యాచ్ కోసం మాత్రమే తమతో నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతే కుటుంబ సభ్యుల సందర్శన జరుగుతుందని బీసీసీఐ చెబుతోంది. ప్రతిదీ సరైన పద్ధతిలో జరిగేలా చూసుకోవడం దీని ఉద్దేశం.

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19న ప్రారంభం కానుంది. కానీ టీం ఇండియా ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తన ఆటను ప్రారంభించనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 23న టీం ఇండియా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌లో ఆటగాళ్ల కుటుంబాలు కనిపిస్తాయా లేదా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో దుబాయ్‌లో జరిగే టోర్నమెంట్ సందర్భంగా ఆటగాళ్లు తమ కుటుంబ సభ్యులను ఎన్ని మ్యాచ్‌లకు తీసుకువస్తారో చూడాలి మరి. ఆటగాళ్ల మానసిక, భావోద్వేగ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం ద్వారా ఆటగాళ్లు మానసికంగా సిద్ధంగా ఉండటంలో సహాయకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

# మనూ భాకర్‌కు బీబీసీ అవార్డు

స్పోర్ట్స్ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్): ప్రఖ్యాత షూటర్ మనూ భాకర్ బీబీసీ అవార్డుకు ఎంపికైంది. ఆమెను బీబీసీ 'స్పోర్ట్స్ ఉమన్ ఆఫ్ ఇండియా'గా సోమవారం ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చినందుకుగాను భాకర్‌కు ఈ అవార్డు లభించింది. మనూతోపాటు గోల్ఫర్ అదితి అశోక్, పారా షూటర్ అవని లెఖారా, టీమిండియా వైస్-కెప్టెన్ స్మృతీ మంధాన, స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ ఈ అవార్డుకు పోటీపడ్డారు. అయితే ప్రఖ్యాత క్రీడా పాత్రికేయులు, రచయితలతో కూడి జ్యూరీ మనూ భాకర్‌ను ఎంపిక చేసింది. 22 ఏళ్ల భాకర్ పారిస్ ఒలింపిక్స్ 10 మీ. ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, మిక్స్‌డ్ విభాగాలలో కాంస్య పతకాలు నెగ్గిన సంగతి తెలిసిందే. ఇంకా..పారా ఆర్చర్ శీతల్ దేవి (బీబీసీ ఎమర్జింగ్ ప్లేయర్), భారత మహిళల జట్టు మాజీ సారథి మిథాలీ రాజ్ (జీవిత సాఫల్య), పారా షూటర్ అవని (పారా స్పోర్ట్స్ ఉమన్ ఆఫ్ ద ఇయర్) పురస్కారాలకు ఎంపికయ్యారు. ఇక..చెస్ క్రీడాకారిణి తానియా సచ్‌దేవ్‌ను 'చేంజ్ మేకర్' అవార్డు వరించింది.



క్రాంతి
బుధవారం 19 ఫిబ్రవరి 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# రజనీకాంత్ 'కూలీ'లో బుట్ట బొమ్మ స్పెషల్ సాంగ్.!



మూవీ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతిన్యూస్):సూపర్ స్టార్ రజనీకాంత్ తన అప్‌కమింగ్ సినిమాలతో ప్రస్తుతం ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. ఇప్పటికే జైలర్ 2 అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తలైవా మరోవైపు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో, సాంగ్ ఆకట్టుకుంటున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పాట కోసం బుట్ట బొమ్మ పూజా హెగ్దేను తీసుకోబోతున్నట్లు తమిళ చిత్ర సీమలో వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు పూజా హెగ్దే ప్రస్తుతం దళపతి విజయ్‌తో కలిసి జన నాయగన్ అనే చిత్రంలో నటిస్తుంది.

# ఎస్ఎస్ఎంబి కోసం మళ్లీ వచ్చింది?



మూవీ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):ప్రియాంక చోప్రా భాగ్యనగరంలోకి ఎంట్రీ ఇచ్చారు. మహేష్, రాజమౌళి సినిమా షూటింగ్ మంగళవారం నుంచి హైదరాబాద్‌లో మొదలుకానున్నదని సమాచారం. అందులో భాగం కావడానికే ప్రియాంక హైదరాబాద్ చేరుకున్నారని తెలుస్తున్నది. నిజానికి ఇప్పటికే ఓసారి ఈ సినిమా షూటింగ్‌లో ప్రియాంక పాల్గొన్నదట. మహేష్, ప్రియాంకలపై కొన్ని చిన్న చిన్న సీన్స్ రాజమౌళి తీశారని తెలుస్తున్నది. తన తమ్ముడు సిద్ధార్థ్ చోప్రా వివాహం కారణంగా షూటింగ్‌కి గ్యాప్ ఇచ్చారు ప్రియాంక. పెళ్లి హడావిడి పూర్తవ్వడంతో మళ్లీ ఆమె లొకేషన్‌కి తిరిగొచ్చారట. ఈ షెడ్యూల్‌లో మహేష్, ప్రియాంకలపై కొన్ని సన్నివేశాలు చిత్రీకరిస్తారట. ఇక ఈ సినిమా పూర్తిస్థాయి షూటింగ్ ఏప్రిల్ నుంచి కెన్యా అడవుల్లో మొదలుకానున్నది. వెయ్యికోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మాత కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ యాక్షన్ అడ్వెంచర్‌లో నానా పటేకర్, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి.

# సమంత 'సిటడెల్'కు ఐకానిక్ గోల్డ్ అవార్డు



మూవీ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్):సమంత-వరుణ్ ధావన్ కీలకపాత్రల్లో నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌కు అవార్డు లభించింది. ఐకానిక్ గోల్డ్ అవార్డ్స్‌లో ఉత్తమ వెబ్‌సిరీస్‌గా నిలిచింది. అవార్డును అందుకున్న సందర్భంగా దర్శకుల్లో ఒకరైన డీకే సంతోషం వ్యక్తం చేశారు. సినిమా, వెబ్‌సిరీస్ తీయడం వెనుక చాలా మంది కృషి ఉందని, అవార్డుల రూపంలో మీరు చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలను తెలిపారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ సిరీస్ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా సమంత, వరుణ్‌ల నటన, యాక్షన్ సన్నివేశాలు సిరీస్‌కు హైలైట్‌గా నిలిచాయి. 'ఫ్యామిలీమ్యాన్', 'ఫర్జీ' వంటి విజయవంతమైన సిరీస్‌లతో అలరించిన దర్శక ద్వయం తెరకెక్కించిన ఈ స్పై థ్రిల్లర్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అందుబాటులో ఉంది.

# ప్రభాస్ 'ఫౌజీ'లో బ్రిటీష్ యువరాణిగా బాలీవుడ్ నటి.!



మూవీ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతిన్యూస్):అగ్ర కథానాయకుడు ప్రభాస్, హను రాఘవపూడి కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫౌజీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇమాన్ ఎస్మాయిల్ నటిస్తుంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు సమాచారం. అందుకే ఈ మూవీ టైటిల్ 'ఫౌజీ' అయితే బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో రానుండగా బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కీలకమైన బ్రిటిష్ యువరాణి పాత్రలో బాలీవుడ్ నటి ఆలియా భట్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యువరాణి పాత్ర ఈ సినిమాలో కీలకం కావడంతో.. ఆలియా భట్‌ని తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ నటిస్తున్నాడు.

# అల్లు అర్జున్‌తో జత కట్టనున్న జాన్వీ కపూర్..?



మూవీ న్యూస్, ఫిబ్రవరి 18 (క్రాంతి న్యూస్): అల్లు అర్జున్‌కు గతేడాది బాగానే కలిసి వచ్చింది. ఐకాన్ స్టార్ నటించిన పుష్ప-2 మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. రూ.2వేలకోట్లకుపైగా కలెక్షన్స్ రాబట్టింది. పుష్ప తర్వాత బన్నీ ఏం సినిమా చేయబోతున్నాడనే చర్చ సాగుతున్నది. సమాచారం మేరకు అల్లు అర్జున్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓ సినిమా చేయనున్నాడనే వార్త తెగ వైరల్‌గా మారింది. అయితే, ఈ ప్రాజెక్టు కాస్త ఆలస్యమయ్యే అవకాశం ఉందని.. ఈ మూవీని పక్కన పెట్టి బన్నీ తమిళ ప్రముఖ దర్శకుడు అట్లీతో సినిమా చేయనున్నాడని ప్రచారం జరుగుతున్నది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. చాలారోజులుగా బన్నీతో అట్లీ సినిమా చేయాలనుకుంటున్నాడు. ఇద్దరి కాంబోలో హై యాక్షన్ సినిమా తెరకెక్కించనున్నట్లు టాక్ నడుస్తున్నది. త్వరలోనే వివరాలను ప్రకటించనున్నారు. ఇక అల్లు అర్జున్‌తో జాన్వీ కపూర్ రొమాన్స్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎవరూ అధికారిక ప్రకటన చేయలేదు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com